# భలే సినిమా!

రచన:- శ్రీ వై. వెంకట సుబ్బారావు.

అప్పుడే 11 ఐంంది. స్కూలు వదలిపెట్టేరు.

రాము, మధూలు కలసి స్కూలునుంచి యింటికి పోతున్నారు.

'ఒరేయి! రామూ! సినిమాకు పోదాం వస్తావురా యీ రోజు?'

'ఏంసినిమారా మధూ?'

'ఆ! ఎరగవూ? టార్జాన్ సాహసాలు.'

'ఎల్లాగ వెళ్ళడం? మా నాయనమ్మ వూరుకోదురా!'

'ఓ పనిచెయ్యరా! మీ మామ్మతోటి 'సాయంత్రం స్కూలులో మంచి మీటింగు జరుగుతోంది' అని చెప్పి 8 అణాలు పుచ్చుకుని సినిమాహాలు దగ్గర కాయి, నేనూ అక్కడకే వస్తాను. ఇద్దరమూ సినిమాకి పోదాము.'

'అబ్బే! ఆ కారణం సరిపోదురా మధూ.'

'అయితే నామాట వినూ!' మా స్కూలుకు బిల్డింగు కట్టిస్తారు, దానికోసం సాయంత్రము ఆరు గంటలకు మీటింగు, అందరూ 8 అణాలు చందా యివ్వాలి' అని చెప్పు.'

'హచ్చా! యీ కారణం మా భలే తొక్కుడులడ్డులా వుందిరా! ఇందాకటి కారణం నులకమంచం మిఠాయికన్న అర్ధాన్నంగా వుంది.'

నేను వెనకనుంచి వీళ్ల యిద్దరి సంభాషణ విని, నాలోనేను నవ్వుకుని, వీళ్లు యింకా యేంతమాషా చేస్తారోఅని సినిమా హాలుదగ్గర జేరేను. అప్పటికప్పుడే యిద్దరూ గేటుకాసేరు. నేను త్వరితంగాపోయి పక్కకి చేరేను, వారికి తెలియకుండా.

'ఒరేయి! రామూ! మనము యిద్దరమూ కలసి రూపాయి దండుగచేసి టిక్కెట్లు కొనేకన్న గేటుకీపరు చేతిలో 8 అణాలు పెడితే లోపలికి పోనిస్తాడురా! మిగిలిన అర్ధరూపాయితో హాలులో జల్సాగా గడిపివేద్దాం!'

'అవునురా! మా బలే సలహా! నీవంటివాడితో స్నేహముచేస్తే నేను వేరే వీపు తడుముకోఅక్కర్లేదు! పద గేటుకీపరుని అడుగుదాం.'

మధు గేటుకీపరుకు అర్ధరూపాయి చేతిలో పెట్టేడు. గేటుకీపరు వారి యిద్దరినీ లోపలికితోసేడు.

నాకు చాలా నవ్వువచ్చింది, వీళ్ల సాహసాలుచూస్తే. ఉత్సాహంతో నేను కూడా టిక్కట్టు కొని వారివెనుక కూర్చున్నాను.

ఇంటర్‌వల్ వచ్చింది. దానికన్న ఎందరాలే టిక్కట్లు చెక్కింగు వచ్చింది.

'ఒరేయి! రామూ! నీదగ్గర వున్న పావలా యిన్వరా! నాదగ్గరవున్న పావలాతో కలిపి చెకింగువాడికి సమర్పిద్దాం' అని మధు రెండు పావలాలు చెక్కింగువాడికి, యిచ్చేడు. చెక్కింగు చేసేవాడు రెండు పావలాలు యెడమచేతిద్వారా జేబులోకితోస్తూ మధుని వొక్కటి తన్నేడు. మధు అవతలకు పరుగెత్తేడు. రాము అతణ్ణి వెంబడించేడు.


## పుత్రసంతాన సంజీవినూనె

స్త్రీలయొక్క గర్భమున పురుగులుజేరి ఇంద్రియమును నాశపరచుటచేతను గర్భగోళమునందు కండపెరిగి రక్తగడ్డయున్నను, వాయువుపైత్యము చేరినను స్త్రీలకుగర్భము నిలవదు. అట్టివారు యీనూనెను ఉదయం సాయంకాలములయందు 1-టికి 3 దమ్మిడీల తూనిక చొప్పున 15 రోజులు సేవించినచో గర్భగోళమునందు ఆరు విధము అగు రోగములను నివర్తించి ఆ మరునెలలోనే గర్భము నిలుచును. కొందరికి 2, 3 నెలలవరకు నిలచి పిమ్మట పోవుటగలదు. అట్టివారికి కూడా యీ ఔషధము పరమ శ్రేష్ఠమైనది.

సీసా 1-కి రు. 2-0-0. 3-కి రు. 5-0-0.

## దృఢ ధాతుకరణి

ఇది అనేక కారణములచేత శుక్లదోషమేర్పడి దేహాపటుత్వము చెడి జీర్ణశక్తియులేక కష్టముతో కాలము గడుపువారిని రక్షించు సంజీవికరిణి. సకలమేహములు, మూలరోగములు, అగ్నిమాంద్యం, ముఖరోగములు, సోమరితనము, నడుము, కాళ్ళు చేతులు నొప్పులు మొదలగు బలహీనము సకల దుర్గుణములను నిశ్శేషముగా ఖండించును, స్త్రీలకుగలుగు తెలుపు, యెరుపు మొదలగు సకల వ్యాధులను బోగొట్టును.

20 తు॥లు డబ్బీ రు. 2-0-0. 40 తు॥ రు. 4-0-0

**G. S. VASAN & CO.,**
2/1, Venkatesa Mastri Street,
G. T., MADRAS.


మధు గేటుకీపరువద్దకు పోయి, "నావద్ద డబ్బుతీసుకున్నావు,లోపలికిపోనియ్యి!" అన్నాడు. 'పోరా! నువ్వెవడవో నాకు తెలియదు' అని గేటుకీపరు అన్నాడు. నాకు చాలా జాలి, సంతోషము కూడా వేసేయి. టార్జాన్ ఫిలిం తీసిన డైరక్టరుని చాలాసార్లు తిట్టేను. ఎందుచేతనంటే 'యిక్కడ మన కథానాయకులు యిద్దరూ వుండి, గొప్ప సాహసాలుచేస్తోంటే, యెవరో బేడకాణివాడిచేత టార్జాన్ వేయించేడే' అని.

నేను కూడా గేటుకీపరు దగ్గరకు పోయి 'ఏయి! డబ్బుపుచ్చుకు దగాచేస్తావేం' అన్నాను. 'ఏమండోయి! డబ్బు పుచ్చుకు దగాచెయ్యడం యేమిటీ? చాకలిది వచ్చింది. దాని జీతం యిచ్చి, బట్టలు వెయ్యండి' అంది రాధ.

అప్పుడు నాలో నాకే నవ్వువచ్చి, కథ రాధకుచెబితే, రాధ 'మాబలే సినీమా చూసేరులెండి. ఇటువంటిదానికి వెళ్లేమంటే అక్కడనుంచే జనరల్ హాస్పిటలుకి రిక్షా బేరమాడాలి, దెబ్బలుతిని నడవలేక' అంది.